# యువత హోరు.. కారు జోరు



బీఆర్ఎస్‌లో చేరిన దూలూరు గ్రామ యువకులు, గ్రామస్తులతో వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

- చల్మెడ సమక్షంలో పెద్దఎత్తున గులాబీ గూటికి..
- అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమయ్యే చేరికలు
- కండువా కప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనరసింహారావు

వేములవాడ, అక్టోబర్ 22: అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో గులాబీ గూటికి చేరికల పర్వం జోరందుకున్నది. బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో ఇప్పటికే వేలాది మంది యువకులు, మహిళలు, కులసంఘాల సభ్యు లు, ఇతర పార్టీల నాయకు లు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం కథలాపూర్ మండలం దూలూరుకు చెందిన సుమారు 50మంది యువకులు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ చైర్మన్ సౌజన్య-గంగాధర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మి-గంగారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి-నాగరాజు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జూపాక మహేశ్, నేతలు మిర్యాల వెంకటేశ్వరరావు, మేడిపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా వేములవాడలోని తన నివాసంలో చల్మెడ వారికి కం డువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అలాగే కోనరావుపేట మం డలం కొలనూర్‌కు చెందిన పలువురు యువకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి స్వాగతం పలికారు. యువకులు కష్టపడి పనిచేయాలని చల్మెడ సూచించారు. చల్మెడ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేస్తామని పార్టీలో చేరిన యువకులు స్పష్టం చేశారు.



పార్టీలో చేరిన దూలూరు గ్రామానికి చెందిన పెద్దమనిషిని ఆప్యాయంగా పలుకరిస్తున్న చల్మెడ

## రూ.2.50లక్షల నగదు పట్టివేత

- కారులో తరలిస్తుండగా జిల్లెల్ల చెక్‌పోస్టు వద్ద పట్టివేత



నగదు సీజ్ చేసి వివరాలు నమోదు చేసుకుంటున్న ఎన్నికల అధికారులు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల శివారులోని చెక్‌పోస్టులో నగదు పట్టుబడింది. సిరిసిల్ల పట్టణానికి చెందిన అల్లాడి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి సిరిసిల్లకు కారులో వస్తున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి వేళ జిల్లెల్ల చెక్‌పోస్టులో ఎన్నికల అధికారులు, పోలీసులు సదరు వాహనాన్ని తనిఖీ చేయగా, రూ.2.50లక్షల నగదు పట్టుబడింది. సంబంధించిన పత్రాలు చూపించకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారి, ఇరిగేషన్ ఏఈఈ శ్రీనివాస్ తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

లీజుకు ఇవ్వబడును
★ రామడుగు మండలం, తిర్మలాపూర్ గ్రా॥లోని 2 Ton మిని రైస్‌మిల్లు అధునాతన టెక్నాలజీ కలిగిన మిషన్లు మరియు స్వంత ట్రాన్స్‌ఫారంతో 24 గంటల కరెంటు సదుపాయం ఉన్న మిని రైస్ మిల్లు లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 9573447501. కాటం శ్రీనివాస్ రెడ్డి, నందగిరి.
NTK-322300

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# మంత్రి ఈశ్వర్‌పై అభిమానం



ధర్మపురి నృసింహుడి ఆలయంలో ముడుపు కడుతున్న నారాయణ

- ధర్మపురి నర్సన్న క్షేత్రానికి దొంతాపూర్ నాయకుడి పాదయాత్ర
- భారీ మెజార్టీతో గెలవాలని ముడుపు

ధర్మపురి, అక్టోబర్22: మంత్రి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలవాలని కాంక్షిస్తూ దొంతాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ ర్యాగల నారాయణ ధర్మపురి నృసింహ క్షేత్రానికి ఆదివారం పాదయాత్ర చేశారు. గ్రామంలో నుండి ధర్మపురికి 15కిలోమీటర్లు నడిచి స్వామివారికి ముడుపు కట్టారు. మార్గమధ్యలో జైన గ్రామంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలోనూ ముడుపు కట్టారు. బీఆర్ఎస్ పాలనలో మంత్రి ఈశ్వర్ ప్రత్యేక చొరవ వల్ల ధర్మపురి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి చెందాలంటే మరో ఐదేళ్లు ఆయన సేవలు అవసరమని, అందుకే ముడుపు కట్టినట్లు నారాయణ తెలిపారు. పాదయాత్రలో దొంతాపూర్ సర్పంచ్ కొండపెల్లి రామ్‌చందర్‌రావ్, జైన పీఏసీఎస్ చైర్మన్ సౌళ్ల నరేశ్, సీనియర్ నాయకులు కొండపెల్లి కిషోర్ రావ్, ఆరెపెల్లి ఎంపీటీసీ కుంబాల రమేశ్, దొంతాపూర్ మాజీ సర్పంచులు గణపతి, బుచ్చన్న, మోహన్, జైన సర్పంచ్ కుడిక్యాల మహేశ్, రాజారం మాజీ సర్పంచ్ బుచ్చన్న, జైన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేశ్, ఏఎంసీ డైరెక్టర్ గాజుల సత్తయ్య, యూత్ నాయకులు దుర్గం రవీందర్‌నేత తదితరులున్నారు. అలాగే మంత్రి ఈశ్వర్ కూతురు నందిని ధమ్మన్నపేట వద్ద పాదయాత్రలో కలిసి ధర్మపురి దాకా పాదయాత్రగా వచ్చింది. తన తండ్రి కొప్పుల ఈశ్వర్ పై ఇంతటి అభిమానం చూపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మహిషాసురమర్దిని అమ్మవారికి ఘనంగా మహాపూజ

వేములవాడ టౌన్, అక్టోబర్ 22: శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా రాజన్న ఆలయంలో వెనుకభాగంలో గల మహిషాసురమర్దిని అమ్మవారికి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఈ అమ్మవారికి మహాపూజ నిర్వహించడం ఇక్కడ అనాధిగా వస్తున్న ఆచారం. అందులో భాగంగానే ఉదయం ప్రత్యేక అర్చనలు, రాత్రి మహా పూజలను వైభవోపేతంగా నిర్వహించారు.



మహిషాసురమర్దిని అమ్మవారికి మహాపూజ నిర్వహిస్తున్న అర్చకులు



పాలాస కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

# ప్రతిపక్షాలతో అయ్యేదేం లేదు

- వాళ్లు చెప్పేవన్నీ అబద్ధాలే
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 22: 'వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని, ప్రతిపక్షా లు ఆగమైతున్నయి. నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నాయి. వాళ్లు చెప్పేవన్నీ అబద్ధాలే. వాళ్లతో అయ్యేది లేదు. పోయేది లేదని' జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీలో చేరగా, వారికి సంజయ్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి, దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. దేశంలోనే అత్యధిక గురుకులాలు ఉన్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని, మన గొల్లపల్లి రోడ్డులో ఎస్సీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని, పథకాలకు ఆకర్శితులయ్యే వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. పార్టీలోకి వచ్చిన వారు కొత్తపాత అనే తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా ఉండి పార్టీ అధికారంలో కి వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఇక్కడ ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మండలాధ్యక్షుడు బాల ముకుందం, గ్రామశాఖ అధ్యక్షులు రామ్ శంకర్, మాజీ సర్పంచ్ నరేష్, ఏఎంసీ డైరెక్టర్ జైరాం సురేష్, ప్యా క్స్ డైరెక్టర్ పోచమల్లయ్య, నాయకులు రెంటం సత్యనారాయణ పాల్గొన్నారు.

# పండుగకు వస్తూ.. మృత్యుఒడికి..

- పద్మనగర్‌లో రోడ్డు ప్రమాదం
- స్కూటీని ఢీకొట్టిన వ్యాన్
- అక్కడికక్కడే యువకుడి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు



అనిల్ (ఫైల్)

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 22: దసరా పండుగ కోసం ఓ యువకుడు స్కూటీపై ఇంటికి వస్తుండగా, వ్యాన్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పండుగ పూట జరిగిన ఈ ఘటన కార్మిక క్షేత్రంలో విషాదం నింపింది. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్లలోని బీవైనగర్‌కు చెందిన పిక్క అనిల్ (26) గజ్వేల్‌లోని న్యూరో దవాఖానలో మేనేజ్‌మెంట్ వర్క్ చేస్తూ, అక్కడే ఉంటున్నాడు. దసరా పండుగ కోసం గజ్వేల్ నుంచి ఆదివారం స్కూటీపై ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన స్నేహితుడు పిట్ల ఆంజనేయులు(25) కలిసి సిరిసిల్లకు బయలుదేరాడు. మార్గమధ్యంలో పద్మనగర్ శివారుకు చేరుకోగానే, ఎదురుగా వస్తున్న డీసీఎం వ్యాన్ వీరిని ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, స్థానికులు గమనించి 108లో సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు. అనిల్ తలకు తీవ్ర గాయాలు కావడంతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆంజనేయులుకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. అనిల్ మృతి చెందడంతో పండుగపూట విషాదం నెలకొన్నది. అనిల్ బావ గౌరిట్యాల భూమేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.